# సమస్యలపై యుద్ధం.. "వీర్లపల్లి" సిద్ధం..

మున్సిపాలిటీలో రూ.6.75 కోట్ల అభివృద్ధి పనులు..

పలు వార్డుల్లో అభివృద్ధి పనులు..

పండగ వాతావరణంలో కార్యక్రమం

షాద్ నగర్ మున్సిపల్ సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** మున్సిపాలిటీ అంటేనే ఎన్నెన్నో సమస్యలు.. పరిష్కారాల కోసం ఎదురుచూపులు.. ఎప్పుడూ ఏదో అవసరం.. అవసరాన్ని తెచ్చే నాయకత్వం అత్యవసరం.. అందుకే ప్రస్తుతం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమస్యలపై యుద్ధం మొదలుపెట్టారు.. పరిష్కారాలకు సిద్ధమయ్యారు.. ఇందులో భాగంగా మున్సిపాలిటీలో ఆదివారం రూ.6.75 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మొత్తం 10 వార్డులలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. సీసీ రోడ్లు, అంతర్గత కాలువల పనులు ఇందులో ఉన్నాయి. వార్డుల వారీగా తీసుకుంటే పట్టణంలోని 27వ వార్డులో రూ. 60 లక్షలు, 15వ వార్డులో 25 లక్షలు, నాలుగవ వార్డులో 50 లక్షలు, 18వ వార్డులో 50 లక్షలు, 17వ వార్డులో 25 లక్షలు, 19వ వార్డులో 25 లక్షలు, ఏడవ వార్డులో కోటి రూపాయలు, 8వ వార్డులో 40 లక్షలు, పదవ వార్డులో కోటి రూపాయలు, ఒకటో వార్డులో 50 లక్షలు వెచ్చించి ఈ పనులను చేపడుతున్నాడు. అదేవిధంగా కీర్తి అపార్ట్మెంట్ సమీపంలో అంతర్గత కాలువ నిర్మాణానికి కోటి 50 లక్షలు కేటాయించారు. ఆయా వార్డుల్లో యుద్ధప్రాతిపదికన పనులు మొదలు పెట్టడంతో కాలనీ వాసుల నుంచి హర్షం వ్యక్తం అవుతుంది. అభివృద్ధి పనులు ఆపేదే లేదు.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వార్డుల వారీగా ప్రాధాన్యత పద్ధతిలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శంకుస్థాపన సందర్భంగా పట్టణంలో భారీ



ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరుసక్రమంలో ఈ కార్యక్రమాలు చేపట్టిన ఆయన అనంతరం మాట్లాడుతూ ఎన్నికలకు ముందే మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తాను హామీ ఇచ్చానని, ఇచ్చిన హామీ ప్రకారం ఈ పనులు చేపడుతున్నానని ఆయన వెల్లడించారు. పురపాలిక ఎలాంటి సమస్యలు లేకుండా ప్రతి వాడు కూడా ఆదర్శవంతంగా తయారు చేయడమే తన లక్ష్యమన్నారు. ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు, ఆశావాహులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## వీఆర్వో శ్రీహరి కి ఘన సన్మానం..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో బూర్గుల గ్రామానికి చెందిన ఆత్మీయ మిత్రుడు స్నేహశీలి పోలె శ్రీహరి వీఆర్వో వ్యవస్థ రద్దు పై రెండున్నర సంవత్సరాలు పోరాడి విజయం సాధించాడు. తిరిగి నందిగామ తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వో హోదాలో తిరిగి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు సమస్య దిశగా పోరాడి సాధించడం అంటే ఆషామాసి వ్యవహారం కాదన్నారు. ప్రతి ఒక్కరూ వీఆర్వో శ్రీహరిని ఆదర్శంగా తిసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీ రెడ్డి కూడా మాజీ సర్పంచ్ దిన శంకర్ యాదవ్ వెంకటయ్య గౌడ్ మల్లేష్ జర్నలిస్ట్ బూర్గుల రమేష్ తదితరులు పాల్గొన్నారు..







## జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, ఉచిత రైల్వే పాస్‌కు బీజేపీ కట్టుబడి ఉంది

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

నరపరాజు రామచంద్రరావు,



**,సామాన్యుడి అస్త్రం కమలపూర్ :** జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణతో పాటు జర్నలిస్టులకు ఉచిత రైల్వే పాస్ కల్పించే విషయంలో భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా కట్టుబడి ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచంద్రరావు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిస్టుల కష్టాలను గుర్తించి, వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం తమ పార్టీ బాధ్యతగా భావిస్తుందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాలు, మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలు తిరుగుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టులకు రైల్వే ఉచిత పాస్ అత్యంత అవసరమని పేర్కొన్న ఆయన, జర్నలిస్టుల జీవన భద్రత, వృత్తి పరిరక్షణ లేకుండా ప్రజాస్వామ్యం బలంగా నిలవదని స్పష్టంగా తెలియజేశారు. తెలంగాణలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం "న్యాయం ధర్మం సత్యం" అనే నినాదంతో ఏర్పడిన అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రతినిధులు ఆదివారం హైదరాబాద్‌లో రామచంద్రరావును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఉచిత రైల్వే పాస్ కల్పించాలంటూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ చైర్మన్ చుంచు కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు పరకాల సమ్మయ్య గౌడ్, గౌరవ సలహాదారు వాసం నాగరాజు, బజ్జుర్ల శ్రీనివాస్, అధికార ప్రతినిధి ఆకుల సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొని రామచంద్రరావును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నరపరాజు రామచంద్రరావు మాట్లాడుతూ, "జర్నలిస్టుల ఉచిత రైల్వే పాస్ అంశంపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉంది. ఈ విషయంపై త్వరలోనే దక్షిణ మధ్య రైల్వే ప్రధాన అధికారి (జనరల్ మేనేజర్)తో చర్చించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. జర్నలిస్టులకు ఇది మంచి శుభవార్తగా మారేలా తక్కువ కాలంలోనే నిర్ణయం తీసుకునే ప్రయత్నం జరుగుతోంది" అని హామీ ఇచ్చారు. అదేవిధంగా తెలంగాణలో జర్నలిస్టులపై జరుగుతున్న అక్రమ కేసులు, అక్రమ దాడులు, వేధింపులను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టులపై ఎలాంటి దాడులు జరిగినా సహించబోమని, జర్నలిస్టుల భద్రత, హక్కుల పరిరక్షణకు భారతీయ జనతా పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల కోసం ఎప్పటికప్పుడు పోరాడే పార్టీగా బీజేపీ నిలుస్తుందని, జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని రామచంద్రరావు చేసిన ఈ వ్యాఖ్యలు సమాజంలో మేల్కొలుపుని కలిగించే విధంగా ఉన్నాయని ఈ సందర్భంగా పాల్గొన్న జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగగా, జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చ జరిగింది. చివరగా అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రతినిధులు రామచంద్రరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోజురోజుకు అధ్వానంగా మారుతున్న 102 అంబులెన్స్ డ్రైవర్ల దుస్థితి

రెండు నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణకు అప్పులే ఆధారం





**సామాన్యుడి అస్త్ర కమలాపూర్:** 102 అంబులెన్స్ (అమ్మఒడి) డ్రైవర్లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. గత రెండు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబాల పోషణ కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. రోజుకు 12 గంటలకు పైగా,గర్భిణీ స్త్రీలకు, అత్యవసర సేవలు అందిస్తున్నప్పటికీ, తమ జీవన భద్రత, భవిష్యత్తుపై మాత్రం ఎవ్వరూ పట్టించుకోవడం లేదని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే ప్రభుత్వ వాహనాలైనా, వాస్తవంగా నిర్వహణ మొత్తం ప్రైవేట్ సంస్థల చేతుల్లో ఉండటంతో డ్రైవర్లు ఎదురు చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని వారు చెబుతున్నారు. ధర్నాలు చేయలేరు, సమస్యలు అధికారులకు వినిపించే అవకాశం కూడా లేకుండా వ్యవస్థలో ఇరుక్కుపోయామని వాపోతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నా, తమ జీతాలు మాత్రం ఏళ్లుగా మారలేదని, అర్ధ ఆకలితో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని వారు తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా మారని ఈ వ్యవస్థపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు. ఈ ఏడాదైనా ప్రభుత్వం తమ బాధను అర్థం చేసుకుని వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించి, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని 102 అంబులెన్స్ డ్రైవర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవానికి ఘనంగా మఠం పంచాయతీ వేడుకలు

ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు పాత్ర కీలకం

మఠం సర్పంచ్ శాంతకుమారి సందేశం

ప్రజాస్వామ్య బలోపేతానికి గ్రామస్థుల భాగస్వామ్యం





**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** మఠం పంచాయతీలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మఠం పంచాయతీ మాజీ సర్పంచ్ మఠం రామానాయుడు సేవలను గుర్తించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాభివృద్ధికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు అందించిన సేవలకు గుర్తింపుగా ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామ వీధుల గుండా ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలనే సందేశాన్ని ర్యాలీ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీలకు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సృజనాత్మకతకు అద్దం పట్టిన ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, విలేజ్ రెవిన్యూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఓటు హక్కు విలువను గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక విఆర్పి, అల్లంగి. బాలయ్య. స్థానిక యువత గ్రామస్తులు మహిళలు బారి సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## టేకుర్తిలో 'మై ఇండియా మై ఓట్'పై విస్తృత అవగాహన

అంగన్వాడి కేంద్రంలో ఘనంగా కార్యక్రమం ఓటు హక్కు విలువపై సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ప్రసంగం

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మై ఇండియా మై ఓట్' అవగాహన కార్యక్రమం టేకుర్తి గ్రామ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి టేకుర్తి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, ఈ ప్రజాస్వామ్యానికి ప్రాణం పోసేది ఓటు హక్కేనని ఆయన పేర్కొన్నారు. ఓటు అనేది కేవలం ఒక హక్కు మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధమని స్పష్టం చేశారు. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకోవాలని, ప్రతి ఎన్నికలో బాధ్యతగా ఓటు వేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఓటు వేయకపోవడం ద్వారా మన భవిష్యత్తును మనమే నిర్లక్ష్యం చేసినట్లవుతుందని అన్నారు. ముఖ్యంగా యువత ఈ విషయంలో ముందుండాలని ఆయన సూచించారు. యువత ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే దేశ అభివృద్ధికి సరైన దిశ ఏర్పడుతుందని చెప్పారు. "నా ఓటు నా దేశ భవిష్యత్తు, నా ఓటు నా గ్రామ అభివృద్ధి, నా





ఓటు నా కుటుంబ భద్రత" అని వివరించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ఈ తరహా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఓటు విలువ ప్రతి కుటుంబానికి చేరుతుందని తెలిపారు. తల్లులు చిన్న వయసు నుంచే పిల్లలకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. ఓటు విలువ తెలిసిన తరమే బలమైన భారతదేశాన్ని నిర్మిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అంగన్వాడి టీచర్లు, సహాయ సిబ్బంది, ఎన్నికల అధికారులు మరియు సహకరించిన అందరికీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. టేకుర్తి గ్రామం ఓటు అవగాహనలో ఆదర్శ గ్రామంగా నిలవాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, మహిళా సంఘ గ్రామ పెద్దలు, యువతీ యువకులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కాంగ్రెస్ ది దివాళాకోరు రాజకీయాలు ర్యాకం శ్రీనివాస్ బీజేపీ మండల అధ్యక్షుడు

కాంగ్రెస్ పార్టీ డైవర్ట్ పాలిటిక్స్ తో అయోమయం, ర్యాకం శ్రీనివాస్



**సామాన్యుడి అస్త్ర కమలపూర్ :** కాంగ్రెస్ పార్టీ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ విమర్శించారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలు దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించారంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవగాహనలేని వ్యాఖ్యలేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి ఉపాధి హామీ చట్టంలో కొన్ని సవరణలు మాత్రమే చేసిందని, గతంలో 100 రోజులు ఉన్న పని దినాలను ప్రస్తుతం 125 రోజులకు పెంచిందని పేర్కొన్నారు. 'వికసిత భారత్ జిరాంజీ' పేరుతో చేపట్టిన కార్యక్రమాల్లో 'రామ్' అనే పదం ఉండడమే కాంగ్రెస్ పార్టీకి నచ్చక ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా తొలగిస్తుందంటూ తప్పుడు ప్రచారం చేస్తోందని ఖండించారు. ప్రధాని నరేంద్ర మోడీ, పేదల, రైతుల పక్షపాతి అని పేర్కొంటూ, కేంద్రం వాటాతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా 40 శాతం వాటా చెల్లిస్తే ఉపాధి కూలీలకు నేరుగా డబ్బులు అందుతాయని, అవినీతి తగ్గుతుందని అన్నారు. గతంలోనూ, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఉపాధి హామీ నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్ల కూలీలకు జీతాలు ఆలస్యమవుతున్నాయని విమర్శించారు. ఈ లోపాలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీపై నిజమైన ప్రేమ ఉంటే కాంగ్రెస్ పార్టీ తమ పథకాల నుంచి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ పేర్లను తొలగించి ప్రతి పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను అయోమయానికి గురిచేస్తూ రాజకీయ లబ్ధి కోసం మాత్రమే పనిచేస్తోందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా పేదలను మోసం చేస్తోందని ఆరోపించారు. గ్రామాల ప్రజలు కాంగ్రెస్ నాయకులను వారి గ్యారంటీల అమలుపై నిలదీయాలని, తెలంగాణ ప్రజలు త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.

## రొంపికుంటలో నిరుపేద కుటుంబానికి సహాయం

**కమాన్ పూర్ :** పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్ మండలంలో గల రొంపికుంట గ్రామంలోని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన తాటికొండ సత్తయ్య, విమల దంపతుల ఇంటికి ఆదివారం సుందరం పౌండేషన్ వ్యవస్థాపాక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి వెళ్లి వారి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులుతో పాటు రూ.వెయ్యి ఆర్థిక సాయంగా అందజేశారు. రొంపికుంట గ్రామానికి చెందిన గన్నెవరపు నర్సయ్య నిరుపేద కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలపడంతోనే ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకుని తమ వంతుగా సహకారం అందించినట్లు వెల్లడించారు. కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు తమ సుందరం పౌండేషన్ అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దాసరి రమేష్, సిద్ధు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మవోయిస్ట్ మాజీ నేత 'పుల్లూరి'కి స్వగ్రామంలో ఆత్మీయ సన్మానం


**జూలపల్లి :** ఇటీవల పోలీసులకు లొంగిపోయిన మవోయిస్ట్ పార్టీ కేంద్ర కమీటి సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు ఎలియాస్ చంద్రన్న, శంకరన్నకు పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం వడ్కాపూర్‌లో ఆదివారం గ్రామస్తులు ఆత్మీయంగా గజమాలతో సన్మానం చేశారు. ఆయన దాదాపు 45 ఏండ్ల తర్వాత అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. ప్రసాద్ రావు తన సొంతింటికి వెళ్ళి మురిసి పోయారు. తాను చదువుకున్న బడిలో అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. చిన్ననాటి మిత్రులు, బంధువులను కలిశారు. గ్రామస్తులను ఆత్మీయంగా పలకరిస్తూ మంచి చెడులు తెల్లుకున్నారు. ఇక్కడ పుల్లూరి ప్రశాంతి, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్క రెడ్డి, మాజీ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, నాయకులు మాంకాలి తిరుపతి, మొగురం రాజేశం, ఎర్రోళ్ల రాములు, అడప లక్ష్మన్, ఆకుల రాజయ్య, చెన్నమనేని విద్యాసాగర్ రావు, కంది మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపాడు గ్రామానికి రవాణా శుభదినం

చిలకళమామిడిమల్లెపాడు బీఎండబ్ల్యూ రోడ్డు ప్రారంభం

రైతులకు మార్కెట్ దారి తెరిచిన రోడ్డు

సోలభం సర్పంచ్ ఇసరం, హనుమంతరావు



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** అల్లూరి సీతారామరాజు జిల్లా జి. మాడుగుల మండలం సొలభం పంచాయతీ పరిధిలోని మల్లెపాడు గ్రామంలో చిలకళమామిడి నుండి మల్లెపాడు వరకు నిర్మించిన బీఎండబ్ల్యూ రోడ్డు పనులకు అధికారికంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ రోడ్డును స్థానిక సర్పంచ్ ఐ. హనుమంతరావు చేతుల మీదుగా గ్రామస్తుల నడుమ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, చిలకళమామిడి, బూరుగుభంద, మల్లెపాడు గ్రామాల మీదుగా వెళ్లే ఈ రోడ్డు నేరుగా క్రింద మైదాన ప్రాంతమైన ఘాటీ రోడ్డు, వడ్డాది, చోడవరం పట్టణాలకు కలుస్తుందని తెలిపారు. రోడ్డు సౌకర్యం కల్పించడం ద్వారా ఈ గ్రామాల రైతులకు పంటల విక్రయం, అటవీ ఉత్పత్తుల రవాణా మరింత సులభమవుతుందని, పట్టణ మార్కెట్లలో మంచి ధరలు లభించే అవకాశం ఏర్పడిందని అన్నారు. ఈ రోడ్డు కోసం రైతులు, గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా పంచాయతీలో అర్జీలు సమర్పిస్తూ రవాణా సౌకర్యం కల్పించాలని కోరుకుంటూ వచ్చారని, ఆ దీర్ఘకాలిక ఆశయం నెరవేరినందుకు గ్రామాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిసినట్లు తెలిపారు. రోడ్డు మంజూరుతో గ్రామాల అభివృద్ధికి కొత్త దారి తెరుచుకుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ జి. రాము, మాజీ ఎం.పి.టి.సి ఎల్. బాలయ్యాదొర, మాజీ వైస్ సర్పంచ్ జి. అప్పలనాయుడు, సీనియర్ నాయకులు పి. బాలయంనాయుడు, ఐ. బాలం నాయుడు, ఎస్. చిన్నారావు, ఎస్. చిన్నబ్బాయి, స్వామి నాయుడు, సుబ్బారావు (బూరుగుభంద), పాడి సతీష్, బిసుబాబు, సుందరావు తదితరులు పాల్గొన్నారు. మల్లెపాడు, చిలకళమామిడి, బూరుగుభంద గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై రోడ్డు ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# కోట మైసమ్మా.. మమ్ము దీవించమ్మా..

రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయం వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూజలు..
ఎమ్మెల్యేను సత్కరించిన కాలనీవాసులు..
ఎమ్మెల్యేతో కాలనీవాసుల అల్పాహార విందు

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** కోట మైసమ్మా.. నా నియోజకవర్గ ప్రజలందరూ చల్లగా ఉండాలని దీవించమ్మా.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రైతు కాలనీ కోట మైసమ్మ ఆలయం వద్ద పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, కాలనీవాసులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ కోట మైసమ్మ దీవెనలతో కాలనీవాసులతోపాటు, నియోజకవర్గానికి అంతా మంచే జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పురపాలక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి విజయం సాధించేందుకు మైసమ్మ దీవెనలు ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం కాలనీవాసులతో కలిసి ఆయన అల్పాహారం సేవించారు. రైతు పల్లి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి ఖాజాపాషా (కెపి), కుటుంబ మైసమ్మ దేవాలయం సేవాసమితి అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చెంది తిరుపతి రెడ్డి,మాజీ కౌన్సిలర్లు జమ్రుద్ ఖాన్, మాజీ కౌన్సిలర్ శ్రావణి, మురళీమోహన్ అప్పి, బుచ్చిబాబు తదితరులను కాలనీవాసులు కండువాలతో సత్కరించారు. కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు రాకేష్, దూల మల్లేష్, గోపాల్ రెడ్డి, గంధం సురేందర్, డాక్టర్ బుచ్చిబాబు, జగన్ గౌడ్, ఆకుల సంపత్, బాలయ్య, రామచంద్రయ్య, విజయ్ కుమార్ గౌడ్, మల్లేష్ యాదవ్, రాములు, గణేష్, రమేష్, వెంకటేష్, అర్చకులు



శంకరాచారి, రవి, ముచ్చింతల్ శేఖర్, స్వాతి శివ, చాకలి మల్లేష్, రాంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు అగనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, రాజేందర్ రెడ్డి, మహబూబ్ , మంగ మధు, మంగ అశోక్, ఉప సర్పంచ్ లింగారెడ్డి గూడెం అశోక్, సీతారాం, తుపాకుల శేఖర్, రోమియో రమేష్, నలమని శ్రీధర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ధరణి హాస్పిటల్ ఉచిత మెడికల్ క్యాంపును సందర్శించిన కంబాల







**సామాన్యుడి అస్త్రం తూర్పుగోదావరి :** గోకవరం గ్రామంలోని గుబ్బాలమ్మ ఆలయం సమీప ప్రాంగణంలో గోకవరం విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ గాజింగం సత్తిబాబు ఆధ్వర్యంలో, రాజమహేంద్రవరం ధరణి హాస్పిటల్, వారు ఆదివారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపునుబి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు సందర్శించారు. ఆయనకు హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది, నిర్వాహకులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ధరణి హాస్పిటల్ సేవలను కంబాల శ్రీనివాసరావు కొనియాడారు

## చింతామణి చెరువు కట్టపై ఓపెన్ జిమ్, ఐ-మాస్ స్ట్రీట్ లైటింగ్ ఘన ప్రారంభం



**సామాన్యుడి అస్త్రం ధర్మపురి :** పట్టణ కేంద్రంలోని స్థానిక చింతామణి చెరువు కట్టపై నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ మరియు ఐ-మాస్ స్ట్రీట్ లైటింగ్ వ్యవస్థను తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, భద్రత, పట్టణ సౌందర్యం పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు వ్యాయామం చేసుకునేందుకు ఓపెన్ జిమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, యువతతో పాటు వృద్ధులు కూడా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే చింతామణి చెరువు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఐ-మాస్ స్ట్రీట్ లైటింగ్ వల్ల రాత్రి వేళల్లో భద్రత మరింత మెరుగవుతుందని, ప్రజలు నిశ్చింతగా సంచరించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. చెరువు కట్టను అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాకింగ్ ట్రాక్, విశ్రాంతి ప్రాంతాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణానికి మరింత సౌందర్యం చేకూరడంతో పాటు ప్రజారోగ్యానికి దోహదం చేస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేశారని మంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రహదారుల ప్రగతి నా ప్రథమ లక్ష్యం..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
రైతు కాలనీలో సీసీ రోడ్ల కు శంకుస్థాపన..
పాల్గొన్న వార్డు ప్రజలు, నాయకులు
షాద్ నగర్ రూపురేఖలు మారుస్తా: ఎమ్మెల్యే

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** రహదారుల ప్రగతి, కాలువల నిర్మాణం ద్వారా షాద్ నగర్ మున్సిపాలిటీ రూపురేఖలు పూర్తిస్థాయిలో మారుస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని రైతు కాలనీ పరిధిలో 10, 27 వార్డులకు సంబంధించిన సీసీ రోడ్డు పనులకు ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో జయాపజయాలు ఎలా ఉన్నా కాలనీల అభివృద్ధి విషయంలో మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. ఈ రహదారి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలోనూ



అభివృద్ధి పనులు చకచకా జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ కౌన్సిలర్లు జమృత్ ఖాన్, శ్రావణి, నేతలు చెంది తిరుపతిరెడ్డి, మురళీమోహన్ (అప్పి), అగ్గనూరు బస్వం, అందే మోహన్, రాజేందర్ రెడ్డి, మంగ మధు రైతు కాలనీ వాసి ప్రభాకర్ రెడ్డి మల్లేష్ గౌడ్ అప్పి, ప్రదీప్, సాయిలు తదితరులు పాల్గొన్నారు..

# స్నేహితుల ఔదర్యం...వైద్యానికి ఆర్థిక సహాయం..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఒకప్పటి తమ తోటి స్నేహితుడు అనారోగ్యం కారణంగా చికిత్సకోసం పూర్వ విద్యార్థులు సంఘటితమై ఆర్థిక సాయం అందించారు. తమ చిన్ననాటి స్నేహితుడు సంపూర్ణ ఆరోగ్య వంతుడు కావాలని ఆకాంక్షించారు. మండలం పరిధిలో బూర్గుల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2007 – 2008 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా కలిసి వారి తోటి స్నేహితుడు కాశిరెడ్డి గూడా గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల రమేష్ కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 22500/– వేలు ఆర్థిక సాయం అందించారు.అతడు గత కొద్దీ రోజులుగా అనారోగ్య సమస్యతో బాధ పడుతున్నాడు. ఇప్పటికే వైద్యం కోసం ఎన్నో డబ్బులు ఖర్చు చేసిన రమేష్ కుటుంబం పడుతున్న అవస్థలను తెలుసుకున్న తోటి ఎస్ ఎస్ సీ బ్యాచ్ విద్యార్థుల బృందం పెద్ద మనసుతో రమేష్ కు ఆర్థిక కొంత మొత్తం పోగు చేశారు..తనతో చదువుకున్న తన సహ విద్యార్థులు తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చినందుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తన ఆత్మీయ మిత్రుడు రమేష్ ఆరోగ్య పరిస్థితిని తలచుకుంటూ మానసికంగా కుంగిపోతున్న తనకు, తన కుటుంబానికి



ఊరట కలిగిందని అన్నారు. ఒకప్పటి తన తోటి విద్యార్థుల సహకారం కొండంత ధైర్యాన్ని ఇచ్చిందని రమేష్ కన్నీళ్లతో స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమం లో కాశిరెడ్డి గూడా సర్పంచ్ రామలింగం గౌడ్, మల్లేష్ గౌడ్, మల్లికార్జున్, మల్లేష్, రాజు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా పార్టీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**సామాన్యుడి అస్త్రం ధర్మపురి:** వెల్గటూర్, ఎండపల్లి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పీసీసీ మెంబర్ తాటిపర్తి శైలేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో అత్యంత ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించారు. అనంతరం పార్టీ పటిష్టతకు, ప్రజాసేవకు శైలేందర్ రెడ్డి చేస్తున్న సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. జన్మదిన వేడుకల్లో భాగంగా నిరుపేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే పేద కుటుంబాలకు సహాయ కార్యక్రమాలు నిర్వహించి సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటూ, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు శైలేందర్ రెడ్డి అని కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు, సీనియర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా నినాదాలతో మండల కేంద్రం కాంగ్రెస్ మయంగా మారింది. అనంతరం శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రతి కార్యకర్తకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.

## జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం

గుగులోతు రిత్విక పుట్టినరోజు సందర్భంగా





**సామాన్యుడి అస్త్రం జనగామ** గుగులోతు రిత్విక పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు గుగులోతు ప్రభాకర్ , నందిని జనగామ ఎరియా ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి మహా అన్న సమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న గుగులోతు రిత్విక కు వారి తల్లిదండ్రులకు అమ్మ పౌండేషన్ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్ ,గట్టుపల్లి బాలస్వామి, బొట్ల సాయి, బింగి నరసింహులు, ఎండి అఫ్రోజ్, ఎండి యాకూబ్ , బొట్ల రమేష్ ,కొయ్యడ విశ్వ,సిద్దిరాల నవీన్,కోడెం మణి, చిక్కుడు నగేష్ , బొట్ల సాంసన్ , అర్జున్ తదితరులు పాల్గొన్నారు

## సెయింట్ మేరీస్ లో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలలో ముప్పైఆరవ పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ శాసన సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివితేనే అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని ఇప్పటినుండే విద్యార్థులు ఒక గోల్ పెట్టుకొని ఇప్పటి నుండే సాధన చేయాలని ఈ రోజుల్లో చదువుకున్నవారికి ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని చిన్నారులందరూ అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని కలలు కనాలి కానీ వాటిని సాకారం చేసుకోవాలని పిల్లలందరూ స్నేహ భావాన్ని ప్రేమభావాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారి బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు . ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఇందులో శంభాజీ మహారాజ్ చరిత్రను తెలిపే దృశ్య రూపకం చావా , కాశ్మీర్ ఉగ్రవాద దాడికి ప్రతీకార చర్యగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, నాన్న గొప్పతనాన్ని తెలిపే సెంటిమెంట్ నాన్నకు ప్రేమతో దృశ్యరూపకం, గర్బా డ్యాన్స్ , రోబో డ్యాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మ శ్రీలత రెడ్డి , ప్రిన్సిపాల్ జైమోన్ థామస్, కవి , వ్యాఖ్యాత, ఉపాధ్యాయుడు, పాఠశాల పి. ఆర్. ఓ. రంగరాజు ప్రసాద్ సరిత , రామేశ్వర్, మైకేల్ ,షాలిం , శైలజ లు కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, నర్మద , ప్రమీల, గుణవర్ధన్, సంపత్, క్రాంతి, రమేష్ , పృథ్వీ సాగర్, రాజు , నరసింహా, శ్రీధర్ , నరేష్ డేవిడ్ , జోసెఫ్ , నదీం, లింగస్వామి , రమేష్ బాబు , జాన్సన్ లు పాల్గొన్నారు.

## వేములకొండ నుండి లక్ష్మాపురం వెళ్లే దారిలో మొరం పోయించారు

సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్



**సామాన్యుడి అస్త్రం :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని వేములకొండ గ్రామంలో ఆదివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేములకొండ నుండి లక్ష్మాపురం వెళ్లే రహదారి ఇబ్బందికరంగా మారిన సమస్యను నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్, వార్డ్ మెంబర్స్ కాడిగళ్ల రామనరసింహ, అంబటి గిరిబాబు, ఇంజమూరి శ్రీను, బత్తుల సువర్ణ, మాదుగుల స్వర్ణలత, ఏర్పుల పద్మ, కట్ట జ్యోతి, పులిపలుపుల అండాలు, సలబద్రి అభినయ్, గ్రామస్తులు పాల్గొని పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు...

## తపస్ జిల్లా బాధ్యులుగా వెంకటరమణారెడ్డి, సేవ్యా నాయక్





**సామాన్యుడి అస్త్రం ఖమ్మం :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు, జోనల్ ఇన్చార్జి షేర్ కృష్ణారెడ్డి గారు తెలిపారు జిల్లా కేంద్రంలోని మామిళ్లగూడెం లోని మాధవ నిలయం నందు ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ముదిగొండ మండలంలోని పమ్మి పాఠశాల నందు విధులు నిర్వర్తిస్తున్న గంద్ర వెంకటరమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏన్కూర్ మండలంలోని మేడేపల్లి పాఠశాల నందు విధులు నిర్వర్తిస్తున్న భూక్య సేవ్యా నాయక్, కోశాధికారిగా వేముల రవి కిరణ్ గారిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి షేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అలాగే పిఆర్సిని వెంటనే ప్రకటించాలని,పెండింగ్లో ఉన్న డి ఏ లను క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహ ఎన్నికల పరిశీలకులు ముదుంబా రంగనాథ్ మరియు మహిళా రాష్ట్ర కోకన్వీనర్ అంజనీ కృష్ణ , కర్లపాటి సురేష్,లక్కినేని కృష్ణమోహన్, రామగొని రమేష్, బొడ్డు కృష్ణమోహన్, పలివెల నరేష్, సుబ్బారావు, కెవి శ్రీనివాసరావు,బాలాజీ, కొమురయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

